
యూనిట్ 4

# 16. ఆణిముత్యాలు

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి




★ చిత్రంలో ఏం జరుగుతోంది?

★ ఇలాంటి పోటీలు మీ బడిలో ఎప్పుడైనా జరిగాయా?

★ ఇలాంటి పోటీలలో ఎవరెవరు ఏమేమి చేశారో చెప్పండి?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.




3rd Telugu FL initial pages fina127 127 28-08-2012 13:33:04

1. కనకపు సింహాసనమున
శునకము గూర్చుండ బెట్టి శుభలగ్నమునం
దొనరగ బట్టము గట్టిన
వెనుకటి గుణ మేల మాను వినరా సుమతీ !




**భావం :–** ఒక శుభముహూర్తాన కుక్కను తెచ్చి బంగారు సింహాసనంమీద కూర్చోబెట్టి పట్టాభిషేకం చేసినా దాని వెనకటి గుణం పోదు. అలాగే నీచుణ్ణి ఎంత గౌరవంగా చూసినా వాడు నీచగుణాన్ని వదులుకోలేదు.

2. ఎప్పుడు సంపదగలిగిన
అప్పుడు బంధువులు వత్తురది ఎట్లన్నన్
తెప్పలుగ జెరువునిండిన
కప్పలు పదివేలు చేరు గదరా సుమతీ !



**భావం:–** చెరువునిండా నీరు చేరగానే వేలకొద్దీ కప్పలు చెరువులోకి చేరినట్లుగా, మనకు సంపదలు రాగానే మన బంధువులు మనదగ్గరికి వచ్చి చేరతారు.

3. పసుల వన్నెవేరు పాలెల్లనొక్కటి
పుష్పజాతి వేరు పూజ యొకటి
దర్శనంబు లారు దైవంబునొక్కటి
విశ్వదాభిరామ వినురవేమ !



**భావం:–** పశువుల రంగు వేరయినా పాలరంగుమాత్రం ఒకటే. పుష్పజాతులు, వేరయినా పూజ ఒక్కటే. దైవాన్ని తెలుసుకోడానికి ఉపయోగపడే శాస్త్రాలు ఆరు విధాలుగా ఉన్నప్పటికీ దైవంమాత్రం ఒక్కడే కదా!

4. తల్లిదండ్రిమీద దయలేని పుత్రుండు
పుట్టనేమి? వాడు గిట్టనేమి?
పుట్టలోన చెదలు పుట్టవా గిట్టవా?
విశ్వదాభిరామ వినురవేమ!



**భావం:–** తల్లిదండ్రులమీద ప్రేమలేని కుమారుడు పుట్టినా ఒక్కటే, చచ్చినా ఒక్కటే. పుట్టలో చెదలు పుడతాయి, చనిపోతాయి ("పుట్టలోన చెదలు పుట్టదా, గిట్టదా?" అని కూడా కొందరు అంటారు. అప్పుడు 'చెదలు' ఏకవచనం అవుతుంది). తల్లిదండ్రులమీద ప్రేమలేని కుమారుడు కూడా చెదలతో సమానం.

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina128 128 28-08-2012 13:33:04

5. గడిచిపోయినట్టి క్షణము తిరిగి రాదు
కాల మూరకెపుడు గడుప బోకు
దీపమున్నయపుడె దిద్దుకోవలె నిల్లు
విలువ తెలిసి చదువు తెలుగుబిడ్డ.



**భావం:–** గడిచిపోయిన కాలం తిరిగి రాదు. కనుక పనిలేకుండా ఊరకే వ్యర్థంచేయగూడదు. దీపమున్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి. కాలం విలువ తెలుసుకొని చదువుకోవాలి.

6. చదువురానివాని జనులు మెచ్చరు సుమ్ము
చదువు నేర్చువాని జగము మెచ్చు
దేశకాల గతులు తెలియగా వచ్చును
తెలియు మంచి చెడ్డ తెలుగు బిడ్డ.



**భావం:–** చదువురానివాణ్ణి ప్రజలు మెచ్చుకోరు. చదువు నేర్చుకున్నవాణ్ణి లోకం మెచ్చుకొంటుంది. చదువువల్ల ఎప్పుడు, ఎక్కడ ఏం జరిగినా తెలుసుకోవచ్చు. మంచిచెడ్డలు కూడా తెలుస్తాయి.

7. నరుడు మెచ్చెనేని నారాయణుడు మెచ్చు
దీనులందు దేవదేవుడుండు
మానవార్చనంబె మాధవార్చనమురా
లలిత సుగుణజాల తెలుగుబాల !



**భావం:–** మానవులకు సేవ చేసినట్లయితే మానవులతోబాటు భగవంతుడు కూడా సంతోషిస్తాడు. బాధపడుతూ ఉన్నవాళ్ళలో భగవంతుడు ఉంటాడు. వాళ్ళకు సేవ చెయ్యడమే దేవుడికి సేవ చెయ్యడం. దీనులలో దేవుడు ఉంటాడని, సాటి మానవుణ్ణి మెచ్చుకోడం సానుభూతి చూపడం చేస్తే దేవుడు కూడా సంతోషిస్తాడు. మానవసేవ చేయడం మాధవసేవ చేయడం వంటిది.

8. పరుల కొరకె నదులు ప్రవహించు, గోవులు
పాలనిచ్చు, చెట్లు పూలు పూచు,
పరహితమ్ముకంటె పరమార్థమున్నదా
లలిత సుగుణజాల తెలుగుబాల !



**భావం :–** ఇతరులకోసమే నదులు ప్రవహిస్తాయి. ఇతరులకోసమే ఆవులు పాలను ఇస్తాయి. ఇతరులకోసమే చెట్లు పూలను పూస్తాయి. ఇతరుల మేలును కోరటం కంటే గొప్పపని లేదు.

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina129 129 28-08-2012 13:33:04

9. మల్లెపూవుకంటె మంచి గంధముకంటె
పంచదారకంటె పాలకంటె
తెలుగుభాష లెస్స, దేశభాషలలో సం
గీత భాష తెలుగుజాతి భాష.




**భావం:–** మల్లెపూవుకంటె, మంచి గంధం కంటె ఇంపైనది తెలుగు భాష. పంచదారకంటె, పాలకంటె తీయనైనది తెలుగుభాష. దేశభాషలలో తెలుగు భాష గొప్పది. దేశభాషల్లో సంగీతానికి అనుకూలంగా ఉండేది తెలుగు భాష.

10. వీణతీగ మీటి వినిపించినట్లుగ
వినగసొంపు గొలుపు తెలుగు పలుకు
తెలుగు పలుకులందు తేనెలూరుచునుండు
భవ్యసుగుణశీల భరతబాల.



**భావం :–** భరతబాలా! తెలుగు పలుకులు వీణ మీటినట్లుగా, వీనులవిందుగా ఉంటాయి. తెలుగు మాటలు తేనెలా తీయగా ఉంటాయి.

## ఇవి చేయండి

### I వినండి – ఆలోచించి చెప్పండి



(అ) పద్యాలను రాగయుక్తంగా, చక్కగా చెప్పండి. వాటి భావం చెప్పండి.
(ఆ) ఈ పాఠంలోని పద్యాలను కంఠస్థం చేయండి.
(ఇ) పద్యాల పోటీ అంటే తెలుసా ? ఎలా జరుపుతారు? నువ్వయితే పోటీలో ఏ ఏ పద్యాలు చెప్తావు?

### II ధారాళంగా చదవండి – అర్థం చేసుకొని చెప్పండి. రాయండి



(అ) కింది భావాలకు సరైన పద్యపాదాలు రాయండి.

1) పశువుల రంగు వేరు – పాలరంగు ఒకటే.

..................................................

2) కప్పలు పదివేలు చేరతాయి.

..................................................

3) మానవుడికి సేవచేస్తే దేవుడికి సేవచేసినట్లే.

..................................................

4) చదువుకున్నవాణ్ణి అందరూ మెచ్చుకుంటారు.

..................................................

© SCERT Not to be republished



3rd Telugu FL initial pages fina130 130 28-08-2012 13:33:04

(ఆ) **కింది పద్యపాదాలను సరిచేసి రాయండి.**

1. పుట్టలోన చెదలు పుట్టవా గిట్టవా? ......................................
తల్లిదండ్రి మీద దయలేని పుత్రుండు ......................................
విశ్వదాభిరామ వినురవేమ! ......................................
పుట్టనేమి? వాడు గిట్టనేమి? ......................................



2. పుష్పజాతి వేరు పూజయొకటి ......................................
పసుల వన్నె వేరు పాలెల్ల నొక్కటి ......................................
దర్శనంబు లారు దైవంబు నొక్కటి ......................................
విశ్వదాభిరామ వినుర వేమ! ......................................

(ఇ) **కింది పద్యాలను పూరించండి.**

1. నరుడు మెచ్చెనేని నారాయణుడు మెచ్చు
..................................................
..................................................
..................................................



2. పరులకొరకె నదులు ప్రవహించు గోవులు
..................................................
..................................................
లలిత సుగుణజాల తెలుగుబాల ।

## III ఆలోచించి రాయండి



(అ) **కింది పద్యాలకు భావాలు రాయండి.**

1. తెలుగు భాష నాది తెలుగువాడను నేను
తెలుగు పలుకు మంచి తేనెచినుకు
మాతృభాషకలిమి మనుగడకు చెలిమి
తెలిసి చదువు బాల । తెలుగు లీల ।



2. మతము లెన్నియైన మానవత్వమొకటె
తారలెన్నియైన తళుకు లొకటె
భాషలెన్నియైన భావజాలమొకటె
తెలిసి చదువు బాల। తెలుగు లీల ।

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina131 131 28-08-2012 13:33:04



**(ఆ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. తల్లిదండ్రి మీద దయలేని పుత్రుండు’ అనే పద్యం వల్ల మీరేం నేర్చుకున్నారు?
2. చదువువల్ల కలిగే ప్రయోజనాలు ఏవి?
3. నదులు, ఆవులు, చెట్లు ఇతరులకు మేలు చేస్తున్నాయని తెలుసుకున్నారు కదా! అలాగే మీరు ఇతరులకు ఎలాంటి మేలు చేస్తారు?

## IV పదజాలం




**(అ) పిల్లలూ! ఈ పుస్తకం చివర ఉన్న పదాలు-అర్థాలు పట్టిక ఆధారంగా కింది గీత గీసిన పదాలకు అర్థాలు తెలుసుకొని సొంతవాక్యాలు రాయండి**

1. నేను చిన్న <u>శునకాన్ని</u> పెంచుకుంటున్నాను.
2. స్త్రీలకు <u>పుష్పాలు</u> అంటే ఇష్టం.
3. మా ఇంటికి <u>బంధువులు</u> వచ్చారు.
4. మా చెల్లెలికి <u>పసిడి</u> గాజులు కొన్నాము.



**(ఆ) కింది పదాల ఆధారంగా సొంతవాక్యాలు రాయండి :**



1. శుభలగ్నం : మా అక్క పెళ్లి శుభలగ్నంలో జరిగింది
2. దాత : ..........................................
3. దీనులు : ..........................................
4. వేకువ : ..........................................
5. చెరువు : ..........................................
6. శివపూజ : ..........................................
7. చంద్రమండలం : ..........................................

## V సృజనాత్మకత



**అ) పాఠంలోని పద్యభావాలకు తగినట్లుగా సంభాషణలు రాసుకొని అభినయించండి.**


**ఆ) పాఠంలోని పద్యభావాలకు తగిన విధంగా కథలు రాయండి.**

© SCERT not to be republished

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



అ) శతక పద్యాలను సేకరించండి. ఆల్బమ్ తయారు చేయండి. కొన్ని పద్యాలను గోడపత్రికలో ప్రదర్శించండి.



## VII భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది పేరాను చదవండి. నామవాచకాలు, సర్వనామాలు, క్రియాపదాలను గుర్తించి పట్టికలో రాయండి. ఇది కాకుండా ముందు పాఠాలలో కూడా గుర్తించి రాయండి.




రమ తన స్నేహితురాలు లత ఇంటికి వెళ్ళింది. అక్కడ రమ మామిడిచెట్టు, జామచెట్టు, సపోటా చెట్లు చూసింది. వాళ్ళ ఇంట్లో ఇవే కాక చాలా పూలమొక్కలు ఉన్నాయి. అబ్బో ఎన్ని రకాల పూలో! గులాబీలు, చేమంతులు, మందారాలు. ఇలా చాలా ఉన్నాయి. లత రమకు పెద్ద గులాబీ పూవు కోసి ఇచ్చింది. రమ తన బుట్టలో వేసుకుంది. రమ, పావని తోటలోకి వెళ్ళారు. జామపళ్ళు కోశారు. మాధురికి ఇచ్చారు. అమ్మ తిన్న తరవాత, చదువుకోమన్నది.

| నామవాచకాలు | సర్వనామాలు | క్రియలు |
|---|---|---|
| | | |

© SCERT not to be republished



### నేనివి చేయగలనా?



1. పద్యాలను రాగంతో చెప్పగలను. అవును/ కాదు
2. పద్య భావాలను సొంతమాటల్లో చెప్పగలను. అవును/ కాదు
3. పద్యాన్ని, పద్యభావాన్ని సొంతంగా తప్పులు లేకుండా రాయగలను. అవును/ కాదు
4. పద్యభావానికి తగిన కథను రాయగలను. అవును/ కాదు

**వినయం కంటే గొప్ప భూషణం లేదు – హజ్రత్ అలీ**



3rd Telugu FL initial pages fina133 133 28-08-2012 13:33:04

# పదాలు - అర్థాలు పట్టిక

### అ

| | | |
|---|---|---|
| అగుపించు (క్రి.) | = | కనిపించడం |
| అద్భుతం | = | వింతయినది, ఆశ్చర్యం కలిగించేది |
| అనుగుణంగా | = | తగినట్లుగా |
| అప్పచ్చి | = | ఒకరకమైన పిండివంట |
| అభినందించు (క్రి.) | = | మెచ్చుకొను |
| అభిరాముడు | = | మనోహరమైనవాడు |
| అభివృద్ధి | = | పెరుగుదల, ప్రగతి |
| అరువు | = | ఇతరుల దగ్గరినుంచి అవసరం కోసం మళ్లీ ఇస్తామని తెచ్చుకొన్న వస్తువుకానీ, డబ్బుకానీ |
| అర్చన | = | పూజ |
| అలరించు (క్రి.) | = | సంతోష పెట్టటం |
| అహింస | = | బాధపెట్టకపోవడం, హింస లేకపోవడం |

### ఆ

| | | |
|---|---|---|
| ఆకర్షణీయంగా | = | అందంగా, ఇంపుగా, మనస్సుకు బాగా నచ్చేట్టుగా |
| ఆక్రోశం | = | పట్టరాని దిగులునుకాని, బాధను గాని, కోపాన్ని గాని వెళ్ళగక్కడం |
| ఆయుర్దాయం | = | వయస్సు, జీవితకాలం |
| ఆలయం | = | గుడి |
| ఆలకించు (క్రి.) | = | వినడం |
| ఆసక్తి | = | వినాలనికానీ, తెలుసుకోవాలని, నేర్చుకోవాలని కానీ, కలిగిన కోరిక. |

### ఇ

| | | |
|---|---|---|
| ఇబ్బంది | = | కష్టం; చిక్కు |

### ఈ

| | | |
|---|---|---|
| ఈర్ష్య | = | అసూయ |

### ఉ

| | | |
|---|---|---|
| ఉచితం | = | వెల లేకుండా, ఉత్తినే |
| ఉడుకుబోత్తనం | = | తనను గురించి ఇతరులు చేసినవానికి లేదా అన్నదానికి ఓర్చుకోలేకపోవడం, ఊరికే చిరాకు పడడం |
| ఉరుకు (క్రి.) | = | దూకడం, పరుగెత్తడం |

### ఊ

| | | |
|---|---|---|
| ఊరడించు (క్రి.) | = | మంచి మాటలు చెప్పి ఒకరి మనస్సులో ఉన్న బాధను తగ్గించడం |
| ఊసుపోవు (క్రి.) | = | సమయం గడవడం |

### ఎ

| | | |
|---|---|---|
| ఎగ్గు | = | కీడు |
| ఎల్లరు,ఎల్లవారు | = | అందరూ |

### ఏ

| | | |
|---|---|---|
| ఏకతాటిపైన | = | అందరిదీ ఒకే మాటగా, ఐకమత్యంగా, కలిసికట్టుగా |
| ఏకరువుపెట్టు | = | వరసగా చెబుతూ ఉండడం |

### ఒ

| | | |
|---|---|---|
| ఒక్క ఉదుటున | = | హఠాత్తుగా, ఒక్కసారిగా |
| ఒనరు | = | ఇంపు, అనుకూలత |

### క

| | | |
|---|---|---|
| కపటం | = | మోసం, దగా |
| కలవరం | = | కలత, బాధ, ఆందోళన |
| కలిమి | = | సంపద |
| కాఠిన్యం | = | కఠినత్వం |
| కానరాకుండుట (క్రి.) | = | కనిపించకపోవుడం |
| కావలాదారు | = | రక్షకుడు, కావలియుండేవాడు |
| కాపురం | = | కుటుంబంగా ఉండడం |
| కీటకము | = | పురుగు |
| కుశలత | = | నైపుణ్యం, తెలివితేటలు |
| కృతజ్ఞత | = | ఒకరు తనకు చేసిన మేలును గుర్తుంచుకోడం; అది గుర్తుండటం, ధన్యవాదం |
| కృష్ణ | = | నల్లనిది, ద్రౌపది |
| కృషి | = | శ్రమతో చేసేపని; వ్యవసాయం |
| కేరింతలు | = | చంటిపిల్లలు ఆనందంగా అరిచే చిన్నచిన్న అరుపులు |

### ఖ

| | | |
|---|---|---|
| ఖచ్చితంగా | = | సరిగ్గా |

### గ

| | | |
|---|---|---|
| గంధం | = | చందనం |
| గడచిన | = | గతించిన |
| గడుగ్గాయి | = | దుడుకు పనులు చేసే పిల్ల (వాడు), అల్లరి పిల్ల(వాడు), తుంటరిపిల్ల (వాడు) |
| గతి | = | మార్పు; నడక; పోకడ; దారి, తీరు |
| గబుక్కున | = | (అనుకోకుండా) వెంటనే |
| గ్రహించు (క్రి.) | = | తెలుసుకోడం |
| గిట్టు (క్రి.) | = | చనిపోవడం |
| గోవు | = | ఆవు |

### ఘ

| | | |
|---|---|---|
| ఘనుడు | = | గొప్పవాడు |

### చ

| | | |
|---|---|---|
| చటుక్కున | = | (అనుకోకుండా) వెంటనే |
| చూరు | = | ఇంటికప్పు చివరి అంచుభాగం |
| చెలిమి | = | స్నేహం |
| చెడుగుడు | = | కబడ్డీ |
| చేదోడువాదోడు | = | పనిలో సాయం, మాటలో సాయం |

© SCERT not to be republished

చెలియ = స్నేహితురాలు

## ఛ

ఛాయ = రంగు

## జ

జగం = ప్రపంచం
జన్మించు (క్రి.) = పుట్టడం
జవదాటు = నియమాన్ని, మాటను మీరడం, మాటను దాటడం
జాడ = గుర్తు, ఉనికి

## ఠ

ఠకీమని = వెంటనే, చట్టుక్కున

## త

తగవు = కొట్లాట, పోట్లాట
తడవు = ఆలస్యం
తనివి = తృప్తి
తికమకపడు (క్రి.) = సంశయం, అనుమానం, సందేహం పొందటం
తూలి = పడబోయి
తెప్పలుగ = చాలాఎక్కువగా, విరివిగా
తొర్ర = చెట్టు కాండంలో బోలుగా ఏర్పడిన భాగం
తొలకరి = వానాకాలం మొదటి రోజులు
తెల్లబోవు (క్రి.) = నిశ్చేష్టులు కావడం, పాలుపోకపోవడం, ఏమీ తోచకపోవడం

## ద

దిశ = దిక్కు
దురాలోచన = చెడ్డ ఆలోచన
దృష్టి = చూపు
ద్వేషం = ఏవగింపు, పగ
దైవం = దేవుడు

## న

నగిషీ = కర్ర లేదా ఇతర వస్తువులపై అందంగా చెక్కడం, అందంకోసం చెక్కిన పువ్వు, ఆకు, తీగ (వంటి) ఆకారం
నర్తనగతి = నాట్యం చేసే విధానం, రీతి
నర్సరీ = అమ్మకానికి పూల, పండ్ల మొక్కలు పెంచి అమ్మే చోటు
నరుడు = మానవుడు
నింగి = ఆకాశం
నిట్టూర్పు = ఒకేసారి దీర్ఘంగా ఊపిరివదలడం
నివ్వెరపోవు (క్రి.) = ఆశ్చర్యపోవడం
నుగ్గగు (క్రి.) = పిండిపిండి కావడం
నుసమలు = నుసుములు, దోమలకంటే చిన్న కీటకాలు
నేస్తం = స్నేహితుడు, స్నేహితురాలు; స్నేహం
న్యాయాధికారి = న్యాయం చెప్పేవాడు, జడ్జి

## ప

పట్టము = అధికారం
పతంగం (పతంగి) = గాలిపటం
పరమ = గొప్పదైన, ఉన్నతమైన
పరవశించు (క్రి.) = తననుతాను మరిచిపోవడం; అంత ఎక్కువగా సంతోషం పొందడం, మైమరవడం
పరహితము = ఇతరుల మంచి
పరమార్థము = చివరి లక్ష్యం, ఉత్తమమైన ప్రయోజనం
పరామర్శ = పలకరింపు
పరికల్పించిన = సృష్టించిన
పరికించు (క్రి.) = చూచు, పరిశీలించటం
పరిమళం = సువాసన
పరిశుభ్రత = మురికి లేకుండా ఉండటం
పరివారం = బంధుమిత్రులు
పరుగు = ఉరకడం
పరులు = వేరేవాళ్ళు, ఇతరులు
పసిడి = బంగారం
పసులు = పశువులు
పక్షం = పదిహేనురోజుల కాలం
పాటించు (క్రి.) = వాడుకలో పెట్టడం, అమలు చేయడం, అనుసరించడం.
పాలపుంత = తెల్లని దారిలా కనిపించే నక్షత్రాల గుంపు
ప్రాచీన = చాలాకాలం కిందట, మునుపటి, పురాతనమైన
ప్రాశస్త్యం = గొప్పతనం
పీఠము = గద్దె, పీట
పీడ = బాధ
పుడమి = భూమి
పుత్రుడు = కుమారుడు
పురావస్తువు = పాతకాలపు వస్తువు
పెరడు = ఇంటివెనక ఖాళీగా ఉండే భాగం
పెళుసు = సులువుగా విరిగిపోయే
పేర్చు (క్రి.) = వరుసగా ఒకదానితరువాత ఒకటి అమర్చడం

## ఫ

ఫలం = పండు
ఫిర్యాదు = జరిగిన అన్యాయాన్నికాని, హానినికాని నష్టాన్నికాని తెలుపుతూ అధికారులకు చేసే విన్నపం

## బ

బంధించు (క్రి.) = కట్టివేయడం
బంధువు = చుట్టం
బంధువులు = చుట్టాలు
బారు = వరస
బాల్యం = చిన్నవయస్సులో గడిచిన జీవిత భాగం
బిగ్గరగా = పెద్దగా
బుజ్జి = చిట్టి, చిన్న
బువ్వ = అన్నం (ముఖ్యంగా, చిన్నపిల్లల విషయంలో)

© SCERT not to be republished

## భ

భవనం = మేడ
భారతి = భరతమాత, సరస్వతి
భోజనాలయం = భోజనం చేసే స్థలం

## మ

మధురం = తియ్యనయిన
మన్నన = ఆదరణ
మబ్బు = మేఘం
మమకారం = ఇష్టం, ప్రేమ
మహనీయుడు = గొప్పవాడు
మహా = గొప్ప
మాటువేయు(క్రి.) = పక్షులనుకాని, జంతువులను కాని పట్టుకోడానికి గుట్టుగా చేసే ఏర్పాటు
మిత్రకోటి = స్నేహితుల సమూహం
మురిపెం = సంతోషం
మురియు (క్రి.) = సంతోషించడం
మేలు = మంచిది

## య

యథాశక్తి = శక్తి ఉన్నంతవరకూ, శక్తిని బట్టి
యాక్కురారి = అసహ్య భావాన్ని తెలిపెడి మాట
యుద్ధము = పోరు, రణము

## ర

రవళించు (క్రి.) = మోగడం
రాజాస్థానము = రాజసభ, కొలువుకూటం
రాశి = సమూహం

## ల

లలిత = అందమైన, సున్నితమైన, మనోహరమైన
లేమి = పేదరికం, బీదతనం, డబ్బులేకపోవడం

## వ

వనం = అడవి
వనరాజు = అడవికి రాజు, సింహం
వనిత = స్త్రీ
వన్నె = రంగు
వసూలు చేయు (క్రి.) = రాబట్టడం
వాగు = చిన్న ఏరు
వాపోవు (క్రి.) = బాధను లేదా దుఃఖాన్ని నోటితో చెప్పడం
వ్యాపారి = వర్తకుడు
వ్యాపించు (క్రి.) = విస్తరించడం
విధాత = బ్రహ్మ
విశ్వద = ప్రపంచాన్ని సృష్టించినవాడు
విశ్వం = ప్రపంచం
విహరించు (క్రి.) = స్వేచ్ఛగాను, సంతోషంగాను తిరగడం.
వృథా = అవసరం లేకపోయినా వాడటం; ఆ విధంగా వాడినది.
వెదజల్లు (క్రి.) = చుట్టూరా పడేటట్లు చల్లడం
వెనకటి = పాత
వెలుగులీను (క్రి.) = కాంతులు వ్యాపించేటట్లు చేయడం
వేధించు (క్రి.) = మనస్సును కష్టపెట్టడం
వైద్యం = చికిత్స
వైద్యుడు = డాక్టరు

## శ

శభాష్ = మెచ్చుకోలు మాట
శిథిలమవు (క్రి.) = పాడైపోవడం, చెడిపోవడం
శిక్ష = దండన, తప్పుచేసిన వ్యక్తికి విధించేది
శిల్పం = రాతిమీద చెక్కిన బొమ్మ
శుక్ల = తెల్లని
శునకం = కుక్క
శుభలగ్నం = మంచి ముహూర్తం

## స

సంతృప్తి = సంతోషం, ఒక అనుభవం వల్ల కలిగిన నిండయిన సంతోషం, అదిచాలని అనిపించడం
సందడి = చడీ – చప్పుడు ఆరాటం
సంపద = డబ్బు, ఐశ్వర్యం మొ॥నవి
సంపూర్ణం = మొత్తం
సంబరం = సంతోషం
సంరక్షణ = మంచిగా రక్షించడం, జాగ్రత్తగా కాపాడటం
సంతృప్తి = చాలా తృప్తి, తనివి
సకలం = అన్నీ
సతాయించు (క్రి.) = బాధపెట్టడం, ఏడిపించడం
సమత = సమానత్వం
సమభావం = అందరూ సమానులనే తలపు
సమస్తం = అన్నీ
సమయస్ఫూర్తి = సమయానికి తగిన విధంగా మాట్లాడటం, పనిచేయడం
సమావేశం = సభ
సరదా = ఆనందం
సర్పం = పాము
సహకరించు = తోడుపడు, సహాయపడు,
సహకారం = తోడుపాటు, సహాయం
స్పృహ = తెలివి
సాక్షాత్తు = అచ్చంగా, వాస్తవంగా
సిద్ధం = తయారు
స్థిరంగా = కదలకుండా
సింహాసనం = రాజులు కూర్చునే గద్దె, ఆసనం
సుగుణం = మంచి గుణం
సుమతి = మంచి బుద్ధిగలవాడు
సులోచనాలు = కళ్ళజోడు
స్నేహితుడు = మిత్రుడు

## హ

హఠాత్తుగా = అనుకోకుండా, ఉన్నట్టుండి
హితవు చెప్పు(క్రి.) = ఇతరుల మంచిని కోరి చెప్పడం

© SCERT not to be republished